COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 15.02.2021

# కేంద్రం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను నియంత్రించాలి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం మరియు చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను అడ్డూ అదుపు లేకుండా పెంచి ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నాయి. ఈ భారాలను ప్రజలు భరించే స్థితిలో లేరు. తక్షణమే కేంద్రం విధిస్తున్న సెస్సు మరియు ఇరు ప్రభుత్వాల పన్నులను రద్దు చేసి, వీటి ధరలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

గత 11 రోజుల్లోనే 14.2 కేజీల వంటగ్యాస్ సిలెండర్ ధరను రు.75లు పెంచడంతో నేడు హైదరాబాదులో ఈ సిలెండర్ ధర రు.821.50కు చేరుకుంది. ఒకవైపు పేద మహిళలకిచ్చే ఉజ్వల గ్యాస్ పథకానికి లబ్దిదారులను పెంచుతామని కేంద్రం ప్రకటిస్తూనే, మరోవైపు పేదలకు అందుబాటులో లేని విధంగా సిలిండర్ ధరలను పెంచుతున్నది. గతంలో కేంద్ర ప్రభుత్వం దీనికోసం ఒక ప్రత్యేక ఎక్కౌంట్‌ను, నిధిని ఏర్పాటు చేసి చమురు ధరలు పెరిగినప్పుడల్లా వినియోగదారునిపై భారం పడకుండా సర్దుబాటు చేసేది. కానీ ఆ ఖాతాను నేడు పూర్తిగా ఎత్తివేయడంతో వినియోగదారులపై భారం పడుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో కూరగాయలతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా మండుతున్నాయి. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై సెస్సును విధించింది. దీనికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల పేరుతో వినియోగదారుల నుండి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నది. కరోనాతో పాటు, ఆదాయాలు పూర్తిగా తగ్గిపోయి సతమతమవుతున్న నేపథ్యంలో ప్రజలపై ఈ భారాలు మోపడం హేయమైన చర్య.

స్వేచ్ఛ మార్కెట్ దయాదాక్షిణ్యాలకు వదిలేసి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను ఇలాగే పెంచుకుంటూ పోతే పేద, మధ్యతరగతి ప్రజల ఆగ్రహాన్ని కేంద్రం చవిచూడక తప్పదని సీపీఐ(ఎం) హెచ్చరిస్తున్నది. తక్షణమే ఈ ధరల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి